# టు షాడో విత్ లవ్



MVS PUBLICATIONS

మధుబాబు

# టు షాడో విత్ లవ్

(షాడో స్పై ఎడ్వెంచర్)

రచన

మధుబాబు

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# టు షాడో విత్ లవ్

ఎముకల్ని కొరికేసేటట్లు వీస్తున్న చలిగాలి మూలకంగా రాత్రి పదకొండు గంటలకే నిర్మానుష్యమైపోయాయి కైరో నగరపు వీధులన్నీ.

డస్ట్‌బిన్‌ల దగ్గిర చేరి కొట్లాడుకుంటున్న శునకసమూహాలు తప్ప మరో ప్రాణి అనేది కనిపించటం లేదు ఆ రోడ్ల మీద.

పాంటు జేబుల్లో చేతులు పెట్టుకుని , సిగరెట్‌ని పెదవుల చివర చేర్చుకొని తాపీగా అడుగులు వేస్తున్న షాడో ఎందుకో అనుమానం వచ్చి ఒక కరెంట్ పోల్ దగ్గిర నిలబడి పోయాడు.

రెండు క్షణాలు కూడా గడవక ముందే ఒక సందులో నుంచి రోడ్డు మీదికి పరిగెత్తుకొచ్చింది ఇరవై సంవత్సరాల వయస్సున్న యువతి. ఆమె వెనుకే ప్రత్యక్షం అయ్యారు మరో యిద్దరు దృఢకాయులు.

"రక్షించండి..... నన్నీ దుర్మార్గుల బారినుంచి రక్షించండి " ఎలుగెత్తి అరిచిందా యువతి. వికృతంగా నవ్వుతూ ఆమెను కమ్ముకున్నారా వ్యక్తులు.

“హెల్ప్...హెల్ప్...” గద్గద కంఠంతో మరింత బిగ్గరగా అరిచిందామె.

ముందుకు జరిగాడు షాడో. మరుక్షణం వెన్నుచరిచింది అతని అంతరాత్మ.

"బ్లడీ ఫూల్.... రౌడీయిజానికి పెట్టింది పేరు యీ ప్రదేశం. ఇక్కడ ఏం జరిగినా దాని వెనుక ఏదో ఒక నాటకం నిలబడి ఉంటుంది. నీకు అవసరం లేని విషయాల్లో తల దూర్చి లేనిపోని తంటాల్ని కొనితెచ్చుకోకు...." అని హెచ్చరించింది కరకు కంఠంతో.

"హెల్ప్ హెల్ప్" అని అరుస్తున్న యువతిని సందులోకి లాక్కుపోయారు దృఢకాయులు. ఉన్నట్లుండి వారి చేతుల్ని వదిలించుకున్నదామె. లేడిపిల్లలా రోడ్డుమీదికి వచ్చి గొంతెత్తి అరవసాగింది తనను రక్షించమని.

ఆమె చేతుల్ని వెనక్కి విరిచి పట్టుకొని మళ్ళీ సందులోకి లాక్కుపోతున్న దృఢకాయులు హఠాత్తుగా తమ ముందు ప్రత్యక్షం అయిన నీడను చూసి అదిరిపడి నోళ్ళు తెరిచారు.

"సహాయం ఏమైనా కావాలా ?" మెల్లిగా అడిగాడు షాడో.

"పో బే... నీ జోక్యం అనవసరం. మర్యాదగా నీ దారిన నువ్వు వెళ్ళు..." కరకరలాడుతున్న కంఠంతో వికృతంగా అన్నాడు ఒక వ్యక్తి.

"అన్నా! నన్ను కాపాడు... నీకు చేతులెత్తి మొక్కుతాను. నీ పాదాలు తాకి సలాం చేస్తాను. నన్ను రక్షించన్నా" దీనంగా అన్నదా యువతి.

"ఒక ఆడదాన్ని బంధించటానికి యిద్దరు మగవాళ్ళు చాలరు....నన్ను సాయం చేయమంటే చేస్తాను...." ముందుకు అడుగువేస్తూ అన్నాడు షాడో.

"నీ దారిన నువ్వు పో... అంటే నీకు అర్థం కాదా!" అంటూ ఎగిరి షాడో మీదికి లంఘించాడు ఒక వ్యక్తి.

మెరుపులా ప్రక్కకి జరిగాడు షాడో. పిడికిలి బిగించి అతని గడ్డం క్రింద గుద్దాడు బలంగా.

కెవ్వున అరిచి వెనక్కి తూలాడా వ్యక్తి. ఫుట్ పాత్ మీది నుంచి దొర్లి ప్రక్కనే వున్న డ్రయినేజిలో పడ్డాడు.

"ఆఁయ్ అంత మొనగాడివా నువ్వు? ఒకే దెబ్బతో మమ్మల్ని మట్టి తినిపించే వీరాధివీరుడివా ?" అని అరుస్తూ ఎనుబోతులా షాడో మీదికి వచ్చాడు రెండవ దృఢకాయుడు.

కంటికి కనిపించనంత వేగంగా కదిలాయి షాడో చేతులు. అతని జుట్టు పట్టకొని ముందుకు వంచాడు తలను. మోకాలిని ఎత్తి ముక్కమీద పొడిచాడు బలమంతా ప్రయోగించి.

"మర్ గయా రే....మై మర్ గయా...." అని అరుస్తూ నేలమీద చతికిల పడ్డాడు వాడు.

మరుక్షణం భూమిలో నుంచి పుట్టుకువచ్చినట్లు చీకట్లలో నుంచి ప్రత్యక్షం అయ్యారు మరో పది మంది దృఢకాయులు.

స్ట్రీట్ లాంప్ వెలుగుపడి తళ తళ మెరుస్తున్నాయి వారి చేతుల్లోని ఆయుధాలు, కత్తులు, పిడిబాకులు, సైకిల్ ఛైన్లు, రెండు యినుపకమ్మీలు.

"నా మాట వినివుంటే ఈ తలనొప్పి వచ్చేదికాదు. చూశావా ఎలా వుందో? ఏది టే నిన్ను రక్షించమన్న ఆ ఆబల ? ఇంకో రెండు నిమిషాలలో తనుకూడా ఒక సైకిల్ ఛైన్ పట్టుకొని నీ మీదికి రాకపోతే అప్పుడు అడుగు...." పిడికిళ్ళు బిగించి ఫైటింగ్‌కి రెడీ అవుతున్న షాడో వెన్నుతట్టి వెక్కిరించింది అతని అంతరాత్మ.

ఆయుధాలను గాలిలో వూపుతూ కట్టకట్టకొని వచ్చి పడ్డారు కొత్తగా ప్రత్యక్షం అయిన వీరులు అందరూ. వెనుకా ముందూ చూసుకునే తీరిక షాడోకి లేకుండా పోయింది. బొంగరంలా గిరగిరా తిరుగుతూ చేతికి అందిన వ్యక్తిని అందినట్లు విరగదీయటం ప్రారంభించాడు.

"కొట్టండి.... చంపండి....కొట్టండి....నరకండి....." అన్న అరుపులతో దద్దరిల్లిపోయిందా వీధి. ఉన్నట్లుండి షాడో చేతికి అందిందొక సైకిల్ ఛైన్. ఆ క్షణం నుంచి అరుపులు ఆర్తనాదాలుగా మారాయి. ఆ ఆర్త నాదాల్ని మించి వినవచ్చిందొక ఆడ కంఠం.

"పోలీస్! పోలీస్!! పోలీస్!!!"

ఆశ్చర్యంతో మ్రాన్పడిపోయాడు షాడో.

"విన్నావా మైడియర్ షాడో! నువ్వు రక్షించటానికి ప్రయత్నించిన అబల ! పిలుస్తోంది తన బాబాయిల్ని...."

వ్యంగ్యంగా అన్నది అతని అంతరాత్మ.

చెవులు చిల్లులు పడేటట్లు వినవచ్చిన పోలీస్ సైరన్ షాడో ఆశ్చర్యాన్ని అంతం చేసేసింది. దారికి అడ్డుగా నిలబడి కత్తిని గాలిలో తిప్పుతూ ఎగిరి గంతులేస్తున్న ఒక వ్యక్తి ముఖంమీద సైకిల్ చైన్‌తో చరిచి సందుపైపు పరిగెత్తాడు షాడో.

భూతాల మాదిరి ఎదురైనారు నలుగురు కానిస్టేబుల్స్. గిర్రున వెనుతిరిగి రోడ్డు మీదికి వచ్చేశాడు షాడో. వింటినుంచి వెలువడిన చీమల్లా బయటికి దూకి షాడోని చుట్టుముట్టారు మరో పది మంది పోలీస్ కానిస్టేబుల్స్. అతని చేతిలోని చైన్‌ని వూడలాక్కునాడు యిన్ స్పెక్టర్. మెడ పట్టుకొని వాన్ లోకి తోశాడు హెడ్ కానిస్టేబుల్.

ఎంత వేగంగా వచ్చిందో అంతే వేగంగా వెనుదిరిగి స్టేషన్ వైపు ప్రయాణం ప్రారంభించింది పోలీస్ వాన్.

* * *

".....యస్ మైడియర్ జంటిల్మెన్. కైరోనంతా కార్డన్ చేసేశాం. అక్కడ వున్న గూండాలు, కేడీలు, మనం చెప్పినట్లు వింటారు.

అనుమానం కలిగే విధంగా ప్రవర్తించిన ప్రతి వ్యక్తిని హతమార్చమని ఆజ్ఞ యిచ్చాం. ఒకవేళ అలా చెయ్యటం సాధ్యపడకపోతే, మన మిత్రులైన కొందరు పోలీసు ఉద్యోగులు ఆ వ్యక్తుల్ని బంధించి లాకప్ లో పడేస్తారు...” అంటూ సమావేశమై వున్న కిల్లర్స్ గాంగ్ సుప్రీమ్ కమాండ్ సభ్యుల వంక చూశాడు ఒక సీనియర్ మెంబర్.

బంగారంతో చేయబడిన మధుపాత్రలలో ద్రాక్ష సారాయాన్ని సిప్ చేస్తున్నారు వారందరూ. ఆ పాత్రలను క్రింద పెట్టి హర్షధ్వానాలు చేశారు సీనియర్ మెంబర్ మాటలకు.

"మై ఫ్రండ్స్....” కంటిన్యూ చేశాడతను. “అరేబియన్ దేశాలలో వున్న క్రిమినల్ గాంగ్‌లన్నీ రేపు సాయం సమయానికి కైరో నగరాన్ని చేరుకుంటాయి. కైరో కిల్లర్స్ గాంగ్ బ్రాంచి నాయకుడు ఇజాకీ వారందర్నీ ఒక చోట చేర్చి అరేబియన్ శాంతి సంఘం పేరుమీద ఒక మహాసమావేశాన్ని ప్రారంభిస్తాడు. ఆ సమావేశంలో ఆ గాంగ్‌లన్నీ ఒకటి కావాలి. తమ తమ విభేదాలను మరిచి తమందరికీ ఒకే ఒక నాయకుణ్ణి ఎన్నుకోవాలి, అలా ఎన్నుకోబడిన నాయకుడు మన చేతిలో కీలుబొమ్మ కావాలి. మన ఆదేశాలను అనుసరించి, అరేబియన్ దేశాలలో అల్లకల్లోలాలను సృష్టించాలి. మైడియర్ జంటిల్మన్.... అదను చూసుకొని

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1243](http://kinige.com/kbook.php?id=1243)**

* * *

**Read other books of Madhubabu @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=20](http://kinige.com/kbrowse.php?via=author&id=20)**